GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 05 -05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# ఉపశమనం కాదు.. ఊపిరి తీస్తున్నారు



## గ్రేటర్‌లో విచ్చలవిడిగా డీ-అడిక్షన్ కేంద్రాలు

## అర్హత లేని వారే నిర్వాహకులుగా చెలామణి

## మత్తు వదిలించేందుకు వేలల్లో వసూలు

## చికిత్స వికటించి మరణిస్తున్న బాధితులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న శ్రద్ధా వ్యవస విముక్తి(డీ-అడిక్షన్) కేంద్రంలో నల్గొండకు చెందిన పాండు నాయక్(30) చికిత్స పొందుతూ రెండు రోజుల కిందట మరణించాడు. అనుమానంతో తనిఖీలు నిర్వహించిన వైద్యారోగ్యశాఖ అధికారులకు విస్తుగొలిపే విషయాలు తెలిశాయి. నిర్వాహకుడు గతంలో తాను కూడా వ్యసనాల భారీన పడి డీ అడిక్షన్ సెంటర్‌లో చికిత్స తీసుకున్నాడు.

2లో

# మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ

**బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జానకమ్మ తోటలోకి వెళ్లిన ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును దోపిడీ దొంగ లాక్కుని పరారయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం .. రహ్మత్‌నగర్‌కు చెందిన మంగలి శంకరమ్మ (55) యూసుఫ్ గూడలోని ఇండ్లల్లో పనులు చేస్తుంటుంది. ప్రతిరోజూ లాగే శనివారం యూసుఫ్ గూడలో పనులు పూర్తి చేసుకుని ఇంటికి బయలుదేరింది. దారిలో యూసుఫ్ గూడలోని కల్లు కాంపౌండ్ లో కల్లు తాగింది. ఆ తర్వాత కాలకృత్యాలు తీర్చుకునేందుకు జానకమ్మ తోటలోని ఖాళీ స్థలంలోకి వెళ్లింది. అక్కడ ఓ దొంగ బండ రాయితో కొడతానంటూ భయపెట్టి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కుని పరారయ్యాడు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఔటర్‌రింగ్ రోడ్డులో రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

కీసర, మే 4 : ఔటర్ రింగ్ రోడ్డుపై రెండు వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం 11.30గంటల ప్రాంతంలో కీసర ఔటర్ రింగ్ రోడ్డు మీద కారు అతివేగంగా వస్తూ ముందున్న నైట్రోజన్ గ్యాస్ కాంటైనర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది.దఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న చార్లెస్, యశ్వంత్‌లు మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలుకాగా అతనిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# రెండ్రోజులు వర్షసూచన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉపరితల ద్రోణి ప్రభావంతో గ్రేటర్‌లోని పలు చోట్ల ఈదురు గాలులతో కూడిన తేలికపాటి జల్లులు కురిశాయి. ఈ ప్రభావంతో రాగల మరో రెండు రోజులు నగరంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కాగా, నగరంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు గరిష్ఠం 35.2, కనిష్ఠం 25.0 డిగ్రీలు, గాలిలో తేమ 48 శాతంగా నమోదైనట్లు వెల్లడించారు.






## పారిశుద్ధ్య కార్మికులకు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ దంపతులు చీరల పంపిణీ

**అబ్దుల్లాపూర్ మెట్టు (క్రైమ్ మిర్రర్):** తెల్లవారక ముందే విధులకు హాజరై వీధులను శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని,కుటుంబ బాధ్యతలను సైతం పక్కనపెట్టి కాలనీవాసులే తమ కుటుంబంగా భావించి వారు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారని టిపిసి సి రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ ప్రిన్సిపాలిటీ కార్యాలయం ముందు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ దంపతుల కుమారుడి వివాహం ఈనెల 23న జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తో కలిసి కొత్త కురుమ మంగమ్మ శివ కుమార్ దంపతులు తుర్కయంజాల్, ఇంజాపూర్, కోహెడ, తొర్రూర్, బ్రాహ్మణపల్లి, మునగనూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మహానుభావుడు అన్నారు. నేడు భారత ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నారంటే ఆయన రచించిన రాజ్యాంగం పుణ్యమే అన్నారు. అనంతరం కొత్త కురుమ దంపతులు మాట్లాడుతూ తిరుపతి దర్శనం అంటే కేవలం ధనవంతులు మాత్రమే వెళ్లి దర్శించుకునే దేవాలయం అని అనుకునేవారని పేదవారికి కూడా దైవ దర్శనం కలిగించాలని తాను గతంలో ఏసీ బస్సుల్లో నిరుపేదలను ఉచితంగా తిరుపతి దర్శనానికి తీసుకువెళ్లి దర్శనం చేయించామన్నారు.

## ఉపశమనం కాదు.. ఊపిరి తీస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం అతనే అనుమతి లేకుండా అర్హత లేకున్నా డీ-అడిక్షన్ సెంటర్‌ను నిర్వహిస్తూ బాధితుల నుంచి అందిన కాడికి సొమ్మును కాజేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇతనొక్కడే కాదు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్‌పల్లి, ముషీరాబాద్, ఖైరతాబాద్, ఎల్బీనగర్, మల్కాజిగిరి, మియాపూర్, దిల్‌షుఖ్‌నగర్, అమీర్‌పేట బంజారాహిల్స్, సికింద్రాబాద్ వంటి ప్రముఖమైన ప్రాంతాల పాటు జీహెచ్ఎంసీ చుట్టూ చాపకింద నీరుల ప్రైవేట్ డీ- అడిక్షన్ సెంటర్లు విస్తరించాయి. నిత్యం ఉరుకుల పరుగుల జీవితం, ఒత్తిడి, చెడు స్నేహం, ఆర్థిక ఇబ్బందులు ఇలా మొదలైన సమస్యలతో సతమతమవుతూ చాలా మంది మత్తుకు బానిసలవుతున్నారు. కుటుంబాలను నాశనం చేసే మత్తు నుంచి బయటపడేందుకు బాధిత కుటుంబాలు డీ %-% అడిక్షన్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. బాధితుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్ డీ- అడిక్షన్ సెంటర్ల నిర్వాహకులు వారి నుంచి రూ. 30,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారు.

# జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం.

### పాల్గొన రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



**కల్వర్.(క్రైమ్ మిర్రర్):** సంగారెడ్డి జిల్లా కేంద్రలోని రెడ్లస్ ఇన్ హోటల్ లో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా ఈదజ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీజీక్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో కార్యకర్తలే నాయకులకు బలం, బలహీనత అని, వారి కృషిపైనే నాయకుల గెలుపోటములు ఆధారపడి ఉంటాయని రాజకీయాల్లో కార్యకర్తలే నాయకులకు బలం. కార్యకర్తల కృషిపైనే నాయకుల గెలుపోటములు ఆధారపడి ఉంటాయి. కార్యకర్తలకు కచ్చితంగా అండగా ఉంటాం. వారిని కాపాడుకుంటాం. పదవులు వచ్చాయని నాయకులెవరూ అహంకారంతో వ్యవహరించొద్దు. అహంకారంతో పార్టీకి నష్టం జరుగుతుంది. రాజకీయాల్లో గ్రూపులు, వర్గాలు సహజం. నాయకులు అందర్నీ కలుపుకుని ముందుకుపోవాలి. ఐకమత్యంగా ఉండి పార్టీని కాపాడుకుంటేనే, ప్రజలకు మంచి చేయగలం. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులదే. కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ, వారి నుంచి క్షేత్రస్థాయి పరిస్థితుల గురించి ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ ముందుకెళ్లాలి. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయ కర్తలుగా నాయకులు వ్యవహరిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలి. ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలియజేయాలి. దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన 6 నెలల్లో పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ప్రభుత్వానిది. పార్టీ జాతీయ నాయకులు, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆదేశాలతో, సీఎం రేవంత్‌రెడ్డి గారి మార్గనిర్దేశనంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి, బీసీల రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. రైతులు, ప్రజలను ఇబ్బంది పెట్టిన ధరణి స్థానంలో, భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం. రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 200 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంట్ అందజేస్తున్నాం. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణాలు మాఫీ చేసినం. యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్ తీసుకొచ్చాం. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నాం. విద్య, వైద్యానికి ప్రాధాన్యతను ఇస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, రాష్ట్ర నలుమూలలా వైద్య సేవలను విస్తరిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు, ఇతర ఎమర్జన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడుకునేలా రాష్ట్రం నలుమూలలా ట్రామాకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచం నలుమూలల్లో ఉన్న కంపెనీలు హైదరాబాద్ వైపు చూసేలా ఫోర్త్ సిటీ నిర్మిస్తున్నాం. ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలదే. కార్యకర్తలను ఆదుకోవాల్సిన బాధ్యత, అండగా ఉండాల్సిన బాధ్యత. మాపై విశ్వాసం ఉంచి మాపై నమ్మకం ఉంచి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు చేదోడు వాదోడుగా అండగా ఉంటామని తెలియజేశారు

## వాసవి మాత గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి, (క్రైమ్ మిర్రర్):** ఆర్యవైశ్య సంఘం మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ మాశెట్టి ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో వాసవి మాత పూజ మరియు గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ రంగారెడ్డి జిల్లా పటాన్చెరువు ఆర్ సి పురం అమీన్పూర్ బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి యొక్క గోశాల వద్ద రామకృష్ణ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రభాకర్ గుప్త మరియు రామకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గోపూజ గరుకు స్థంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోవులకు మేత సరఫరా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ఆదివారం బీరంగూడ శివాలయం గోశాల వద్ద ఆర్యవైశ్య సంఘం రామకృష్ణ నగర్ అధ్యక్షులు దూదిపర్తి నాగమల్లేశ్వరరావు వైశ్య సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో గోవు పూజ కార్యక్రమం గొప్పగా జరిపించడం జరిగింది. గో పూజ గరుకు స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికిలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఘనంగా గోమాత పూజ చేసి గురుక స్తంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోపూజ చేయడం జరిగింది. ప్రభాకర్ గారిని బెరీ రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య విషయం ప్రభాకర్ గుప్తా గారు గోశాలకు డీసీఎం నిండుగా రూ.15000 పశుగ్రాసం పచ్చి గడ్డి గోవులకు ేతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కె నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు మరియు ప్రభాకర్ గుప్తా గారు బేరీ రామచంద్ర యాదవ్ గారికి ఆహ్వానం పలుకుతూ స్వాగతం చెప్పి పూజలో పాల్గొన్నందుకు రామ్ చందర్ గారికి బృందంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. గోమాత పూజ గరుక స్తంభం ప్రతిష్టసందర్భాన్ని పురస్కరించుకొని బేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ... మన పెద్దలు తాతల కాలంలో మనుషుల కంటే ఆవులే ఎక్కువగా ఉండేవి నాగలి దున్నటానికి ఎద్దులు పాడి పంటలతో పల్లేలు గ్రామీణ ప్రాంత ప్రజలు జీవనాధారం చేసుకొని బ్రతికే వారు. ట్రాక్టర్లు మరియు మిషనరీస్ వచ్చిన తర్వాత గోవులకు దుక్కి దున్నే ఎద్దులకు నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది దేవాలయాల వద్ద గోశాలలు ఉండడం తప్ప పాడి పరిశ్రమగా జెర్సీ ఆవులు జెర్సీ గేదెలను పెంచడం జరుగుతుంది. కావున భేరి రామచంద్ర యాదవ్ గారు గోశాలలో అయినా గోవులను పెంచాలని మన హిందూ ధర్మం ప్రకారం గోపూజ చేయడం ఎంతో ఆనందకరమైన విషయం ప్రభాకర్ గుప్తా కాలనీ అధ్యక్షులు తీసుకున్న నిర్ణయానికి అభినందించారు. గృహప్రవేశాలకు తప్ప గోవులు పెంచడం ఇష్టపడడం లేదు. ఇకముందు కూడా మంచి పనులు చేయాలని ఇలాంటి పూజలు హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ ప్రభాకర్ గుప్తా కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గుప్త తో పాటు ముఖ్యఅతిథి బేరి రామచంద్ర యాదవ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు పృథ్వీ గుప్తా దిప్టి కార్గిని సెక్రెటరీ మాసిట్టి ప్రభాకర్ గుప్తా ఆయా డిస్టిక్ మహిళా విభాగం సిల్వర్ రేఖ ఆంజనేయ సెక్రెటరీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు బాదం సాయిబాబా వెంకట గురు ప్రసాద్ కె వి గారు కొత్త రాజు రఘురాం నూకల సుబ్రమణ్యం నాగేశ్వరరావు శివ కుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ టోర్నీలో మ్యాచ్ పాయింట్ అగ్రస్థానం - యువ ఆటగాళ్ల దూసుకుపోతున్న ఆటతీరు

**బ్యాడ్మింటన్ మైదానంలో మెరిసిన చెలూరి శాన్వీ, సజయ్ %-% కోచ్ వేణు ముప్పాల ఆశీస్సులు**



**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్‌లోని వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నీలో యూ9 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో చెలూరి శాన్వీ తన అద్భుతమైన ఆటతీరుతో అందరినీ ఆకట్టుకుంది. ఫైనల్‌లో ప్రియాపై 21/19 స్కోర్‌తో గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించింది. యూ11 గర్ల్స్ విభాగంలో శాన్వీ, సహస్ర మధ్య జరిగిన హోరాహోరీ సెమీఫైనల్ మ్యాచ్‌లో సహస్ర 22/17 స్కోర్‌తో విజయం సాధించింది. ఫైనల్‌లో సహస్ర 22/12 స్కోర్‌తో గెలిచి గోల్డ్ మెడల్ సాధించింది. యూ11 బాయ్స్ సింగిల్స్ విభాగంలో సజయ్ తేరుపల్లి అద్భుతమైన ఆటతో సెమీఫైనల్లో 24/22 స్కోర్‌తో విజయం సాధించి, ఫైనల్‌లో తనీష్‌ను 21/19 స్కోర్‌తో ఓడించి గోల్డ్ మెడల్ అందుకున్నాడు. డబుల్స్ విభాగంలో సజయ్ తెరుపల్లి - లికిత్ జోడి ఫైనల్ మ్యాచ్‌లో 22/20 స్కోర్‌తో మార్చి పోరాడి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీలు మరియు సర్టిఫికెట్లు బహూకరించబడాయి. మ్యాచ్ పాయింట్ చైర్మన్ మరియు హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌లో అమ్మాయిలు అధిక ఆసక్తి చూపుతున్నారు. వారికి సరైన కోచింగ్ మరియు ప్రోత్సాహం అవసరం. ప్రతిరోజూ 6 నుండి 8 గంటలు ప్రాక్టీస్ చేయడమే కాకుండా, సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్లనే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతాయి, అని తెలిపారు. అలాగే, ప్రొఫెషనల్ బ్యాడ్మింటన్ శిక్షణకు తాము నిర్వహిస్తున్న మ్యాచ్ పాయింట్ అకాడమీ అత్యుత్తమ వేదిక అని, అక్కడ ఉన్న నిష్ణాతులైన ఎన్ ఐ ఎస్ కోచ్‌లు మరియు అనుభవజ్ఞులైన కోచింగ్ టీమ్‌తో మీ పిల్లలకు ప్రొఫెషనల్ శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్లేయర్ కరీమ్, అంతర్జాతీయ క్రీడాకారుడు లింగేశ్వర రావు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**నకిరేకల్, మే 04(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నకిరేకల్ పట్టణం కేంద్రం లో శాసనసభ్యులు వేముల వీరేశం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వీరేశం దంపతులకు అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, నకిరేకల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఆంజనేయులు

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** టియూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా బొల్లంపల్లి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజాతంత్ర దిన పత్రిక రిపోర్టర్ గా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దాదాపు 2008 నుంచి ప్రజా శక్తి, ఈనాడు, ఆంధ్రభూమి వంటి వివిధ పత్రికల్లో పనిచేస్తున్న నాటి నుండి టియూడబ్ల్యూజే సంఘంలో సభ్యత్వం తీసుకొని, క్రియాశీలకంగా పని చేస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న కారణంగా సంఘం పెద్దలు గుర్తించి నాకు రంగారెడ్డి జిల్లా టియూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కే.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలీం పాషా, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణతో పాటు అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు యూనియన్ మాజీ అధ్యక్షుడు ఆనంతుల శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్ర నాయకత్వం సూచనలు, సలహాలు, ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

# ఆద్య డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**మోటకొండూర్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఆద్య డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటకొండూర్ మండల పరిధిలో గల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. అనంతరం డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కె శ్రీకర్,హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# అందెల శ్రీరాములకు శుభాకాంక్షల వెల్లువ

**సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తులసి ముఖేష్, గాజుల మధు**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు జన్మదిన సందర్భంగా నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మిత్ర బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మెగా రక్తదాన శిబిరానికి శ్రీరాములు హాజరై తనవంతుగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం మీర్పేట్ మున్సిపల్ బిజెపి 2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి గాజుల మధు, కాశీరామ్ యాదవ్, సుల ప్రభాకర్, జగన్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, గౌరీ శంకర్, రాఘవేందర్ గౌడ్, మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కుమారుడు వివాహ వేడుకల్లో

**మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్**

**భూదాన్ పోచంపల్లి, మే 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని అల్లం దేవి చెరువు మాజీ సర్పంచ్, సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కుమారుడి వివాహ వేడులకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండ గిరి గౌడ్, బ్రహ్మం, పాశం రాము, రిపోర్టర్ చిలుకూరి శీను, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం



**కోదాడ మే 04 ( క్రైమ్ మిర్రర్):**కోదాడ : ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం పట్టణంలోని స్థానిక నయా నగర్ లోని బాప్టిస్ట్ చర్చి నందు కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను శాలువలతో సన్మానించి బహుమతులు అందజేసారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో సాధించిన ఫలితాల కంటే మునుముందు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు జన్మించిన స్థలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్తీర్ణైన విద్యార్థులు పాముల కీర్తన, లిన్సీ అలెన్, మోహన్ ప్రియా అభినాయక్, పింకీ, చరణ్. కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ సభ్యురాలు శ్రీమతి జానకి ఏసయ్య బల్లి కొండ కోటయ్య, జగ్గు నాయక్, కానిస్టేబుల్ జాన్, రాంబాబు, మోసెస్, శారా, భాగ్యశీ తబిత, తదితరులు పాల్గొన్నారు.


## కడ్తాల్ మండల జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల జర్నలిస్టుల సమావేశం ఆదివారం మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ పత్రికల విలేకరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. అనంతరం మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా నూతన కార్యవర్గాన్ని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్బంగా నూతన గౌరవ అధ్యక్షులు తిరుపతి గౌడ్, అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి తమ ఎన్నికకు సహకరించిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కడ్తాల్ మండల విలేకరుల సమస్యలు, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా తిరుపతి గౌడ్, అధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గిరిధర్, కార్యదర్శిగా సురేందర్ గౌడ్, కోశాధికారిగా మహేష్ తో పాటు మరి కొందరు సభ్యులుగా ఎన్నుకున్నారు.



# తెల్ల దొరలను ఎదురొడ్డి నిలిచిన ధీ శాలి ఓబన్న

- కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది
- రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం
- వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం: ఉత్తంకుమార్ రెడ్డి



**కోదాడ మే 04 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: తెల్లదొరలను ఎదురొడ్డి నిలిచిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన కు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు తాను బీసీ సబ్ కమిటీ చైర్మన్గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్లను అభినందించారు ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, ముస్లిం మైనార్టీ నాయకుడు జబ్బార్, అల్తాపు హుస్సేన్,ఎమ్మెల్సీ యేసు రత్నం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య రాష్ట్ర నాయకులు వంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్ నాయకులు ఒంటి పులి శ్రీను బత్తుల ఉపేందర్ చింతల నాగేశ్వరరావు లింగయ్య బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు

# మంత్రి ఉత్తమ్ కీలకప్రకటన, మేజ ర్ ప్రాజెక్టుల్లో పూడికతీతకు శ్రీకారం




**కోదాడ మే 04 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టుల లో పూడికతీత పనులకు రాష్ట్ర ప్ర భుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శా ఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కు మార్ రెడ్డి ప్రకటించారు.నీటి సా మర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చు ట్టిందని ఆయన వెల్లడించారు. జా తీయ కార్యక్రమంగా పూడికతీత ప నులు మొదలు పెట్టనున్నట్లు ఆ యన తెలిపారు. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి, ఇ సుక పేరుకు పోవడంతో నీటి సామ ర్థ్యం తగ్గిపోయిందన్నారు.ఆరు ద శాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నా రు. ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీ తారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి. యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.కోదాడ నియో జకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనస భ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాం ప్ కార్యాలయంలో ఆయన నీటిపా రుదల శాఖాధికారులతో ఆదివా రం ఆయన సమీక్ష సమావేశం ని ర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ ప వార్, నీటిపారుదల శాఖా సి.ఇ ర మేశ్ బాబు తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ కునేరు నుండి పాలేరు రిజర్వాయ ర్ కు వరద కాలువ ద్వారా పది టి. యం.సి ల నీటిని తరలించనున్న ట్లు ఆయన పేర్కొన్నారు.తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం ని ర్మించి కోదాడ నియోజకవర్గ పరిధి లోని మోతె మండలానికి నీరు అం దించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి ప్రకటించారు. లబ్దిదారులకు చెక్కుల పంపి ణీ... కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒ క్కరు విధిగా భాగస్వామ్యం కావా లని రాష్ట్ర నీటిపారుదల, పౌర సర ఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్త మ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. హుజుర్నగర్, కోదాడ నియోజకవ ర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమా ణాలు పెంపొందించేందుకు నిరంత రం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితా నికి అంకితం చేసి నిబద్ధత, నిజా యితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పదుతున్నానని ఆయన అన్నారు.హుజూర్ నగర్ యోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెం డు కోట్ల ముప్పయి లక్షల రూపా యల చెక్ లను ఆయన లబ్ధిదారు లకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మా ట్లాడుతూ మహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంక ల్పమని ఆయన పేర్కొన్నారు. మ హిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత వి ద్యార్థి యువతకు ఉపాధి అవకాశా లు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వా న్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పి నట్లు ఆయన వివరించారు

# వేణుగోపాల స్వామి ఆలయంలో అక్రమ పార్కింగ్ ను అడ్డుకోవాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నాంపల్లి లోని (నీలాపూర్) క్యాన్సర్ హాస్పిటల్ కు ఎదురుగా ఉన్నటువంటి వేణుగోపాలస్వామి ఆలయంలో వాహనాల పార్కింగ్ ను అడ్డుకోవాలని అలాగే ఆలయ భూములను కాపాడాలంటూ డిమాండ్ చేసిన తెలంగాణ వానర దళ్ సంస్థ అధ్యక్షుడు ఆంజనేయులు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ హైదరాబాద్ నాంపల్లిలోని క్యాన్సర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్నటువంటి వేణుగోపాలస్వామి ఆలయంలో కొంతమంది తమ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని ఆలయంలో వాహనాల పార్కింగ్ ఏమిటని ఆలయం ఈవో ను ప్రశ్నిస్తే నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని అలాగే ఆలయానికి సంబంధించిన భూములపై విచారణ చేపట్టాలని దీంతోపాటు ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి అధికారులు పెట్టాలని ఆలయ పండితులకు కూడా సకాలంలో జీతాలు అందించాలని డిమాండ్ చేశారు.

# జాజుల శ్రీనివాస్ గౌడ్ సన్మానించిన బీసీ సంఘాల నేతలు



**సంస్థాన్ నారాయణపూర్, మే 04(క్రైమ్ మిర్రర్):** గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నగారు నిర్విరామముగా చేసిన ఉద్యమ ఫలితమే ఈ విజయం. ఏప్రిల్ 2 న ఢిల్లీ కేంద్రంగా జంతర్మంతర్ లో దాదాపు 2000 మంది బీసీ శ్రేణులతో జాజుల శ్రీనన్న నేతృత్వంలో జరిగిన బీసీల పోరు గర్జనపలితమే ఈరోజు కేంద్ర క్యాబినెట్ తీసుకుని నిర్ణయం అని ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నీ శాలువాతో సన్మానించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ మన ఉద్యమం ఇంతటితో ఆగకుండా మేమెంతో మాకు అంత వాటా మనకు దక్కేంతవరకు మన ఉద్యమం కొనసాగుతూనే ఉండాలి అప్పటివరకు జాజుల శ్రీను అన్నతో మనం కూడా అడుగులో అడుగు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొలెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, బీసీ యువజన సంఘం నియోజవర్గ నాయకులు శ్రీకాంత్ , జాజుల భాస్కర్, కొండ రవీందర్, జాజుల రవీందర్, రామ కృష్ణ, ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీ.బీ.ప్రభు కు నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** లార్డ్స్ పాఠశాలల వ్యవస్థాపకుడు స్వర్గీయ బీ.బీ. ప్రభు యొక్క 17వ వర్ధంతిని పాఠశాల ప్రాంగణంలో జరుపుకోవడం జరిగింది. బీ.బీ ప్రభు 2009 మే 4న ప్రమాదవశాత్తు మరణించడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన వర్ధంతి సందర్భంగా చేసిన కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప ప్రభు చిత్రపటానికి పూలమాలవేసి తన యొక్క సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభు ఉన్నతమైన ఆలోచనలను, సహృదయతను కొనియాడారు. విద్య పట్ల ప్రభు కు గల భావాలను, ముందుచూపును గుర్తు చేశారు. ప్రభు ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభు తో తనకున్న అనుబంధాన్ని, అనుభవాన్ని, గురు శిష్యుల భావాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు తనయుడు, లార్డ్స్ అడ్మిన్ ఇంచార్జ్ మణిశరణ్, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామిడి సంతోష్, భానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జ్ మేడం రేఖ, ఉపాధ్యాయ బృందం పాల్గొని ప్రభు కు నివాళులు అర్పించారు.



# జిల్లాలో నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిబిరాలు

- జిల్లా వ్యాప్తంగా 29 పాఠశాలలు ఎంపిక
- ఒక్కో పాఠశాలలో 100 మంది విద్యార్థులకు అవకాశం
- ఒక్కో పాఠశాలకు రూ.50 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపు







**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 5 నుంచి 19 వరకు విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లాలో 29 పాఠశాలలను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, ఇండోర్ గేమ్స్, చిత్రలేఖనం, పెయింటింగ్స్, యోగా, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్, కమ్యూనికేషన్ స్కిల్స్, యోగా, చేతిరాత తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు.



### ఉదయం 8 నుంచి 11 గంటల వరకు..

వేసవి శిబిరాల కోసం జిల్లాలో 29 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసిన, ఒక్కో శిబిరంలో 100 మంది విద్యార్థుల చొప్పున, 2900 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఉదయం 8 నుంచి 11 గంటలవరకు శిబిరాలు కొనసాగుతాయి. విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను నిర్వాహకులే సమకూర్చుతారు.

### ఒక్కో శిబిరానికి నలుగురు వలంటీర్లు..

ఒక్కో వేసవి శిబిరంలో నలుగురు వలంటీర్లనుని యమించనున్నారు. హెచ్ఎం, సీనియర్ టీచర్ పర్యవేక్షణలో ఈశిబిరం కొనసాగనుంది. డీఈఓ, మండల విద్యాశాఖాధికారులు కూడా శిబిరాన్ని పర్యవేక్షిస్తారు. ఒక్కో వలంటీర్కు మూడు.3వేలు చొప్పున చెల్లిస్తారు.

### విద్యార్థులకు స్నాక్స్..

వేసవి శిబిరాలకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ సమగ్రశిక్ష నిధుల నుంచి రూ.14 లక్షల 50వేల నిధులు కేటాయించింది. ఒక్కో శిబిరానికి రూ.50 వేల చొప్పున నిధులు ఇవ్వనున్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున కేటాయించి స్నాక్స్ అందించనున్నారు. ఉడకపెట్టిన పల్లీలు, పండ్లు అందజేస్తారు. కుక్కు కూడా నియమించుకొని వీటిని అందించాల్సి ఉంటుంది. కుక్కు కూడా రెమ్యునరేషన్ చెల్లిస్తారు. డ్రాయింగ్కు కావాల్సిన చార్టులు, ఇండోర్ గేమ్స్కు సంబంధించిన ఉపకరణాలకు ఒక్కో విద్యార్థికి రూ.100 చొప్పున కేటాయించి ప్రధానోపాధ్యాయులు ఖర్చు చేస్తారు.

### ఈ పాఠశాలల్లో వేసవి శిబిరాలు..

అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ అచ్చంపేట బాలుర ఉన్నత పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ అమ్రాబాద్ బాలుర, జడ్.పి.హెచ్.ఎస్ బల్మూర్, జడ్పీహెచ్ఎస్ చారగొండ, జడ్పీహెచ్ఎస్ జూపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ మాచర్ల, జడ్పీహెచ్ఎస్ తాండ్ర, జడ్.పి.హెచ్.ఎస్ కోడేరు, జడ్పీహెచ్ఎస్ రాజాపూర్, జడ్పీహెచ్ఎస్ జిఎం కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలికల కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ లింగాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్, జడ్పీహెచ్ఎస్ బాలుర నాగర్ కర్నూల్, జడ్.పి.హెచ్.ఎస్ పదరా, జడ్.పి.హెచ్.ఎస్ నంది వడ్డేమాన్, జడ్.పి.హెచ్.ఎస్ దేవల్ తిరుమలాపూర్, జడ్పీహెచ్ఎస్ సాతాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలుర పెంట్లవెల్లి, జడ్.పి.హెచ్.ఎస్ తాడూర్, జడ్పీహెచ్ఎస్ తెలకపల్లి, జడ్పీహెచ్ఎస్ తిమ్మాజీపేట తెలుగు మీడియం, జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పునుంతల, జడ్.పి.హెచ్.ఎస్ ఘుజురా, జడ్పీహెచ్ఎస్ పోల్కంపల్లి, జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్, జడ్పీహెచ్ఎస్ వెల్దండ ఎంపిక చేసిన 29 పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు.

### విద్యార్థులు వినియోగించుకోవాలి

వేసవి శిబిరాలను 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలి. శిబిరాలను సజావుగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు, సీనియర్ టీచర్లు చర్యలు తీసుకోవాలి. ఈ వేసవి శిక్షణా తరగతులను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తాం. జిల్లాలో 29 ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక చేసిన ఒక్క పాఠశాలల్లో 100 విద్యార్థులకు అవకాశం కల్పించాం. ఒక్కో పాఠశాలకు 50 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్బద్దీన్

### వేసవి శిఖరాలు స్పష్టమైన లక్ష్యాలను సాధించాలి

ఈ వేసవి శిబిరం ద్వారా పిల్లలు ఏమి నేర్చుకోవాలి, ఏమి చేయగలరు, మరియు శిబిరం ముగిసే సమయానికి వారిలో ఎలాంటి మార్పులు రావాలి అనేవి స్పష్టంగా ఉండాలి. ఆసక్తికరమైన కార్యకలాపాలు,పిల్లల వయస్సు, ఆసక్తులకు అనుగుణంగా విభిన్న కార్యకలాపాలను నిర్వహించాలి. శిబిరం జరిగే స్థలం సురక్షితంగా ఉండాలి మరియు పిల్లలకు ఏ ప్రమాదం లేకుండా చూసుకోవాలి.

### తల్లిదండ్రులతో సమన్వయం

శిబిరం గురించి తల్లిదండ్రులకు పూర్తి సమాచారం అందించాలి మరియు వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. సిబ్బంది పిల్లలతో ఎలా వ్యవహరించాలో, వారికి ఎలా సహాయం చేయాలనే దానిపై శిక్షణ ఇవ్వాలి. శిబిరం గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా వారిని ఆకర్షించాలి.

**నాగర్ కర్నూల్ డిఇఓ ఏ రమేష్ కుమార్**

# తెలంగాణ సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ దళిత బంధు లబ్ధిదారుల సమావేశం ఆదివారం జరిగింది. సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ అడ్వైజర్ జి.చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామ్‌చందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో సిల్ట్ కార్టింగ్ డ్రైనేజ్‌లో నుంచి మట్టిని సకాలంలో ఎత్తడం విషయంలో ప్రజలకు ఇబ్బంది రాకూడదని రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు నిబద్ధతతో పని చేయాలన్నారు. తెలంగాణ సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ దళిత బంధు లబ్ధిదారులంతా కలిసి తెలంగాణలో జరిగే సిల్ట్ కార్టింగ్ అభివృద్ధి మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అలాగే తెలంగాణలో సిల్ట్ ఇబ్బంది రాకూడదని దళిత బంధు లబ్ధిదారులు అందరూ కలిసి చర్చించారు. ఈ సందర్భంగా అడ్వైజర్ జి.చంద్రయ్యను ఘనంగా




సత్కరించి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జనాయ్యా, అరింట్లా విశాల్, దర్గ కిషోర్, ఎర్రోళ్ల ప్రశాంత్, మల్లికార్జున్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వగురు బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో విశ్వగురు బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లిడివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇంత మంచి ఐక్యతతో కలిసి లింగాయత్ కమిటీ సభ్యులందరూ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. బసవేశ్వర ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. రాబోయే రోజుల్లో మరింత పెద్ద ఎత్తున విశ్వ గురు బసమేశ్వర జయంతి ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.పాండుయాదవ్, రావుల భాస్కర్, నోముల సత్యం, శ్రీకాంత్‌రెడ్డి, సుభాష్, బీర్ధర్, శ్రీకాంత్, చిన్నప్ప, సంజయ్, సదానంద్, శివానంద్, అమర్, అమ్రేష్, పవన్, హరి, మల్లికార్జున్, శేఖర్, నర్సింగ్, శంకర్‌రెడ్డి, లోకేష్, శివరాజ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రైసింగ్ సమ్మర్ క్యాంపు



**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు వేసవి సెలవును ఉపయోగించుకునేలా శిక్షణ శిభిరాల్లో భాగస్వాములు కావాలని గండిపేట మండల విద్యా అధికారి కోరే విజయ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశానుసారం గండిపేట మండలంలోని హైదర్షాకోట్, కోకాపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రైసింగ్ సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. ఇందులో విద్యార్థులకు చిత్రలేఖనం, పెయింటింగ్, యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, డిజిటల్ లెర్నింగ్, కథలు, చక్కటి రాత, ఇండోర్ గేమ్స్ పెర్సొనిలిటీ డెవలప్‌మెంట్ ఇలా అన్ని రకాల అంశాలలో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాలలోపు వయస్సు గల బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బీజేపీ నేత అందెల శ్రీరాములు యాదవ్‌కు

**కోళ్ల పడకల్ బీజేపీ నేతల జన్మదిన శుభాకాంక్షలు.**



**మహేశ్వరం, క్రైమ్ మిర్రర్ :** భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇప్పలపల్లి శివ ప్రకాష్ రెడ్డి స్వయంగా ఆయనను కలిసి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలన్న మహత్యయంతో ప్రజలతో నిత్యం మమేకమై పని చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్ నాయకత్వం ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. ఆయన జన్మదినం సందర్భంగా ఆయన రాజకీయ ప్రస్థానంలో మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నాము. భవిష్యత్తులో మహేశ్వరం ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయగలిగే నాయకుడిగా మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బీజేపీ కార్యదర్శి బండ భిక్షపతి, కోళ్లపడకల్ బూత్ అధ్యక్షుడు ఆవుల నరేష్, గ్రామ యువ నాయకులు మారేగౌని లక్ష్మీపతి గౌడ్, ఎలుకటి నరేష్, ఆవుల తరుణ్, నాగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మేకలు మృతి...



**సంస్థాన్ నారాయణపుర్,మే 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం పుట్టపాక గ్రామ పరిధిలోని బట్టోన్ భాయ్ గూడెంలో శనివారం అర్ధరాత్రి మేకల మందపై కుక్కలు దాడి చేసిన ఘటనలో 13 మేకలు మృతిచెందగా మరో 10 మేకలు తీవ్రంగా గాయపడినట్లు ఆదివారం మేకల యజమాని ఈదుల శ్రీకాంత్ తెలిపారు. చనిపోయిన మేకల విలువ సుమారుగా లక్ష యాభై వేల రూపాయల వరకు ఉంటుందని, గాయాలైన మరికొన్ని మేకల పరిస్థితి విషమంగా ఉందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

# నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఘన సన్మానం




**సంస్థాన్ నారాయణపుర్,మే 04(క్రైమ్ మిర్రర్):** తెలుగు సంస్కృతి సాహితి ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభలో నిర్వహించినటువంటి సంస్కృతిక కార్యక్రమంలో నరేష్ డాన్స్ అకాడమీ నుంచి సంస్థాన్ నారాయణపుర్ గ్రామానికి చెందినటువంటి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు నృత్య ప్రదర్శన చాలా చక్కగా చేయగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులు భోగ వైష్ణవి,చిలువేరు తపస్య, అలిసేరు ఉజ్వల, పొట్ట ప్రేమ్ భార్గవ్, గొల్లూరి శివ సాయి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసన సభ్యులు టి.ప్రకాష్‌గౌడ్‌ను బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబోకే అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం కార్పొరేషన్‌లో చేపట్టనున్న అభివృద్ధి విషయాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంతోషిరాజిరెడ్డి, తలారి చంద్రశేఖర్, 16వ డివిజన్ ఇన్‌చార్జీ టింకురెడ్డి, ఏ%-%బ్లాక్ ప్రెసిడెంట్ నవీన్‌కుమార్, హైదర్షాకోట్ గ్రామ అధ్యక్షులు నర్సింగ్‌రావు, మాజీ ఎంపీటీసీ సంతోష్‌ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు రవికాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్, లక్ష్మ రెడ్డి, యాదిరెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, కుమార్‌యాదవ్, రాజేష్‌బాబు, ఎం.వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉరువేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**గండిపేట్, క్రైమ్మిర్రర్:** కడుపునొప్పి భరించలేను ఒక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పుప్పాలగూడ శ్రీరామ్నగర్ కాలనీకి చెందిన శ్యామలరావు (48) వాచ్మెన్ గా పని చేస్తున్నాడు. గత కొన్ని రోజులగా భరించలేను కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈనెల మూడవ తేదీ సాయంత్రం ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం గమనిస్తూ స్థానికులు, కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పర్వేదలో శతాధిక వృద్ధురాలు మృతి

**102 ఏళ్లు బ్రతికిన పర్వేద కటికే నాగే కార్ మోతీ బాయి**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శతాధిక వృద్ధురాలు మృతి చెందారు. శంకర్ పల్లి మండలం పరివేద గ్రామానికి చెందిన కటికే మోతిబాయ్ (102) ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలుకు 5గురు కుమారులు, 4గురు కుమార్తెలు మరియు మనవలు, మనమరాళ్లు ఉన్నారే. ఆమె మృతి పట్ల పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబం శోక సంద్రంలో మునిగి పోయింది.

# పలు గ్రామాలలో ఐకెపి కేంద్ర్రాలను సందర్శించిన ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని దండు మల్కాపూరం, దేవలమ్మ నాగారం, అల్లాపురం, ఏనుగంటి తండా గ్రామలలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాలను ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆదివారం సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడారు. రానున్న 2, 3 రోజులలో వర్ష సూచన ఉన్నందు వలన రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా కాంట లలో ఎలాంటి లోపాలు లేకుండా రైతులను మోసం చేయవద్దని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తుకాలు 41 కేజీ లు పెట్టాలి అని అన్నారు. తూకం చెయ్యగానే వెంటనే లోడింగ్ చెయ్యాలి అని తెలిపారు. మ్యాచుర్ 16 నుండి 17 వరకు రావాలని అన్నారు. కొనుగోలు చేసే మహిళల కృష్ణ సంఘానికి రైతులు సహకరించాలని కోరారు. వర్షం వచ్చే సూచనలు వున్నాయి కాబట్టి రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలి అని అన్నారు. ఎ ధాన్యానికైనా ప్రభుత్వం 2320 లకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు, దలారులకు తమ ధాన్యాన్ని అమ్మడం వలన నష్టపోతారని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్ లు ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.



# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని వారు చదువుకున్న జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ కొయ్యాలగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. 17 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు చంద్రమౌళి, హనుమంతు ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమోంట్ లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నేలకొండపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**27 ఏండ్ల అనంతరం ఆత్మీయ కలయిక**




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి)ది:** నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1993-1998 మధ్యకాలంలో 6 నుండి 10 తరగతి చదువుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం పార్కు నందు ఘనంగా నిర్వహించారు. 27 ఏళ్ల అనంతరం కలుసుకున్న ఆత్మీయ మిత్రులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో గడిపారు. పసందైన వంటకాలతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా నాడు బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి జ్యూట్ బ్యాగులను గిఫ్టులుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు విజయరాజ్ ధనమూర్తి జార్జ్ రషీద్ భాస్కర్రావు ప్రభాకర్ ఝాన్సీ మేడం రాగలత ఆశ సుధా టీచర్లు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెట్ టు గెదర్ నిర్వహణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం (జర్నలిస్ట్ ) కాశీబోయిన శ్రీనివాస్ రామవరపు నాగరాజు దేవరశెట్టి మురళి శ్రీకాంత్ షావలి (పాషా ) నాగరాజు ( కానిస్టేబుల్) కాల్వ సుజాత శైలజ విజయలక్ష్మి పేరాల నాగమణి భవాని జి శిరీష లక్ష్మి వెలగపూడి శేఖర్ కే శిరీష రఘునాథ్ ఖాజా నసీరుద్దీన్ సామల వెంకటేశ్వర్లు గౌస్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# మైలర్ దేవ్‌పల్లి బీఆర్ఎస్ నేత వెంకటేష్ కురుమ కుమార్తె రాజ్ మహల్‌లో మమత - మహేందర్ వివాహ వేడుక: నేతల ఆశీస్సులతో ఆహ్లాదంగా

**మాజీ మంత్రి సబితా, కార్తీక్ రెడ్డి ఆశీర్వాదాలతో నూతన దంపతులకు శుభాకాంక్షలు**

**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి భారత రాష్ట్ర సమితి డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ కుమార్తె మమత %-% మహేందర్‌ల వివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కళ్యాణ మహోత్సవం సాతం రాయి ప్రాంతంలో ఉన్న రాజ్ మహల్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి హాజరై, నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ వేడుకలో శాస్త్రి పురం డివిజన్ కండెన్స్టెంట్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్ నేత,నోముల రాము యాదవ్, అక్కెం రాఘు యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, సోమ శ్రీనివాస్ గుప్తా, సందీప్ గుప్తా, రవి కుమార్, లింగం,కిషోర్,భాస్కర్ నేత, గంజి రాజు, తదితరులు పాల్గొన్నారు.







## బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన్: కేపీ వివేకానందగౌడ్

**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** సుభాష్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ తన జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి వివేకానంద తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజాక్షేత్రంలో పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరవ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆశీర్వదిస్తూ, గుబ్బల లక్ష్మీనారాయణ తో కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గుబ్బల లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరీ వెంకట శేషయ్య, బొలిశెట్టి దుర్గారావు, కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, కాలనీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణచంద్రగుప్త, నాయకులు సాయిరాం రెడ్డి, అలీ భాయ్, కిషోర్, ఎస్ వి జి నాయుడు, కాకి వెంకట రమణమూర్తి, వల్లూరీ ప్రసాద్, మురళి, వెంకటేష్ కుడిపూడి, శ్రీనివాసులు, నారాయణ, శివప్రసాద్, కిషోర

## మొయినాబాద్ లో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**మొయినాబాద్ (క్రైమ్ మిర్రర్):** మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో చేవెళ్ల ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. జన గణనతో పాటు కులగణనకు ఆమోదం తెలిపినందుకు మోడీకి మన తెలంగాణ ప్రజల తరుపున ధన్యవాదలు తెలిపారు. . ఈ కార్యక్రమం లో ఓబీసీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతు సమాజంలోని అన్ని వర్గాల వాస్తవ స్థితిని అర్థం చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. కుల గణన ఆధారంగా విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ఓబీసీలకు మరిన్ని అవకాశాలు లభించేందుకు ఇది దోహదం చేస్తుంది అని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలన్నదే భారతీయ జనతా పార్టీ ధ్యేయం. ఈ గణన దేశాన్ని విభజించేందుకు కాదు %-% సమగ్ర అభివృద్ధికి భద్రమైన పునాది వేసేందుకు అవసరం. ఇది రాజకీయ లబ్ధి కోసం కాదు %-% పాలనా పారదర్శకతను సాధించేందుకు తీసుకున్న నిర్ణయం అని వివరణ ఇచ్చారు. వారితో పాటుగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం మరియు సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ తోక అంజన్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్రా కౌన్సిల్ మెంబెర్ ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మోరానర్సింహా రెడ్డి, మాధాపురం శ్రీకాంత్ బిజెపి మండల్ అధ్యక్షులు, అశోక్ యాదవ్, రాష్ట్రా, జిల్లా, మండల్ మరియు గ్రామ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంక్షేమానికి కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ (క్రైమ్ మిర్రర్):** ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్ చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్ తరాల వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ కి ఆయువుపట్టు..



**పటాన్ చెరు/(క్రైమ్ మిర్రర్):** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హొటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి, దయాకర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. దానికి తోడు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు,రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి, కాట సుధా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కె ఎల్ హెచ్ యూనివర్సిటీలో ఘనంగా ప్లైస్ సక్సెస్ మీట్

**మొయినాబాద్ (క్రైమ్ మిర్రర్):** మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు సంపూర్ణంగా అవగహన చేసుకుంటే అత్యుతమ ఉద్యోగాలతో పాటు ఎటువంటి ఆందోళన లేకుండా కెరీర్ను పూర్తి చేసుకోవచ్చునని జేపీ మోర్గన్ కంపనీ ఉపాధ్యక్షురాలు మారియో డేవిడ్ పేర్కొన్నారు. నగర శివారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూలోని కేఎల్హెచ్ యూనివర్సిటీలో శనివారం రాత్రి ప్లేస్మె ట్స్ సక్సెస్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేట్ కంపనీలకు చెందిన ప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులు మెడల్స్, ప్రశంస పత్రాలను అందుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని వాటిపై నిరంతరం పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా కార్పొరేట్ కంపనీలు తమ పరిధిని విస్తరిస్తున్నాయని, సృజనాత్మక నైపుణ్యం ఉన్న యువతకు ఖచ్చితంగా ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న కార్పొరేట్ కంపనీ ప్రతినిధులు మాట్లాడుతూ భవిష్యత్తు కోసం ఇంజనీరింగ్ విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని ప్రణాళిక ప్రకారం కొనసాగించే విద్యార్థులు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధివర్మ మాట్లాడుతూ ఈ ఏడాది రూ. 75 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజితో తమ విద్యార్థులు ప్లేస్మెంట్ సాధించడం గర్వకారణమని హర్షం వ్యక్త ఐ చేశారు. రూ. 20 లక్షల నుంచి రూ.50 లక్షల రూపాయల లోపు వార్షిక ప్యాకేజీతో సూపర్ డ్రీమ్, డ్రీమ్ కంపనీలలో తమ విద్యార్థులు ప్లేస్మె రైట్ అయ్యారని అన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల రామకృష్ణ. అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

